# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 41 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 07 ఫిబ్రవరి 2026


## దగ్గు సునీతకు పెరుగుతున్న మద్దతు



3లో

## ఎల్లవేళలా మీ మధ్యే ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా: పాలకుర్తి శ్రీనివాస్



3లో

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మిగతా2లో...



## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

- న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం
- గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
- ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
- సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి

**హైదరాబాద్, 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. మిగతా2లో...



## అండర్ 19 ప్రపంచకప్ ఛాంపియన్ భారత్

- ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!
- 100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా
- 411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు

పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్కనర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్-19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా.ఇటీవల రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ ఆసియా కప్, ఆసియా కప్‌లో తేలిపోయిన భారత జట్టు ఏనుగు కుంభస్థలాన్ని కొట్టింది. అజేయంగా అండర్ -19 ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా అదిరే ఆటతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టైటిల్‌ను ఒడిసిపట్టింది.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. మిగతా2లో...

## రెపోరేట్‌లో కానరాని మార్పులు

- యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ముంబై,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

- పన్నుల్లో ప్రజలకు వెసులుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. మిగతా2లో...

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

- శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



**తిరుమల,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం మిగతా2లో...



## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మిగతా2లో...

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె


- కనీస వేతనాల అమలుకు డిమాండ్




**న్యూఢిల్లీ, 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల మిగతా2లో...

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

- పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ
- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం



2లో

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రితోపాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాల నేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా,
పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాల యాల రక్షణ,
మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది.
60 శాతానికి పైగా మున్సిపాలిటీలు,
కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు.
బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా
ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎటో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## - రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.


# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ**

**మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి



**నాగపూర్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరపున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

# అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్లకు ఇంగ్లీష్ విభాగం ఔట్రీచ్ ప్రచారం: కాకతీయ ప్రభుత్వ కళాశాల





**హనుమకొండ : ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండ అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్ల కోసం ఇంగ్లీష్ విభాగం ఔట్రీచ్ ప్రచారంహనుమకొండ, ఫిబ్రవరి 6, 2026: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి)లోని ఇంగ్లీష్ విభాగం, హసన్‌పర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక ఉత్సాహభరితమైన అడ్మిషన్ అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది, ఇది ఇంటర్మీడియట్ విద్యార్థులను కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రేరేపించింది. విభాగాధిపతి డాక్టర్ ఎ. శ్రీనాథ్ నేతృత్వంలో, అంకితభావంతో కూడిన అధ్యాపకులతో పాటు, ఈ బృందం విద్యార్థులను ఇంటరాక్టివ్ సెషన్‌లలో నిమగ్నం చేసింది, బి.ఎస్.సి. ఆనర్స్, , బి.బి. ఏ, బి.ఎఫ్.ఎస్.ఐ. వంటి విస్తృత శ్రేణి డిగ్రీ ప్రోగ్రామ్‌లను హైలైట్ చేసింది. కంప్యూటర్ కోర్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బి.కామ్ (సి ఏ), బిజినెస్ అనలిటిక్స్, బిఏ మరియు కొత్తగా ప్రవేశపెట్టబడిన బిఏ ఇంగ్లీష్ లిటరేచర్. ఈ ప్రచారం, కళాశాల యొక్క బలమైన సహ-పాఠ్యాంశాలు మరియు పాఠ్యేతర అవకాశాలైన ఎన్ సి సి, ఎన్.ఎస్.ఎస్, క్రీడలు మరియు ఆటలను నొక్కి చెప్పింది, ఇది సమగ్ర విద్యార్థుల అభివృద్ధిని పెంపొందిస్తుంది. అధ్యాపక బృందం డాక్టర్ పి. దినకర్, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ జి. రాజేష్ మరియు రమేష్చంద్ర శ్రీకాంత్ విద్యార్థుల యొక్క ప్రశ్నలను పరిష్కరించారు, దోస్త్ ప్రవేశ ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందించారు. విద్యార్థులు తమ సీట్లను సజావుగా పొందేందుకు కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ కోసం కళాశాల కోడ్ 2006ను ఎంచుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడంలో వారి హృదయపూర్వక మద్దతు మరియు ప్రోత్సాహానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హసన్‌పర్తి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులకు కళాశాల బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. వారి సహకారానికి ఆంగ్ల విభాగం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రవేశాలు మరియు కార్యక్రమాల గురించి మరిన్ని వివరాల కోసం, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆటోనోమౌస్ యొక్క అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా ఆంగ్ల విభాగాన్ని సంప్రదించండి. డాక్టర్ ఎ. శ్రీనాథ్ హెడ్, ఆంగ్ల విభాగం కాకటియా ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ

# ఎల్లవేళలా మీ మధ్యే ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా: పాలకుర్తి శ్రీనివాస్





**పరకాల, ఫిబ్రవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 20వ వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యలను గెలిచిన వెంటనే ఎమ్మెల్యే సహకారంతో దశలవారీగా పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, మహిళలకు బతుకమ్మ చీరలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ నాయకత్వంలోనే అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేలా ఉన్నాయని పేర్కొన్నారు. తాను ఎన్నికైన తర్వాత ఎల్లవేళలా ప్రజల మధ్యనే ఉంటూ వార్డులోని సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరిస్తానని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీకి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ, 20వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తాననే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# దగ్గు సునీతకు పెరుగుతున్న మద్దతు








## • 13వ వార్డులో బీఆర్ఎస్ జోష్



**పరకాల, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. నువ్వా నేనా అన్నట్టుగా ప్రధాన రాజకీయ పార్టీలు బరిలో నిలిచి తగ్గేదే లే అన్న నినాదంతో ప్రచారాన్ని ఉద్ధృతం చేస్తున్నాయి. ఈ పోటీ వాతావరణంలో 13వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి దగ్గు సునీత ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ముఖాముఖి సంభాషణ జరిపారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణపై భరోసా ఇచ్చారు. విద్యావంతురాలైన దగ్గు సునీత, ప్రజలకు సేవ చేయాలనే తపనతో కౌన్సిలర్‌గా బరిలో నిలిచినట్లు తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆడబిడ్డలు, అక్కచెల్లెల్లు, అన్నదమ్ములు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజల స్పందన తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. "నన్ను అధిక మెజారిటీతో గెలిపించండి. 13వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను" అని ఆమె ఓటర్లను కోరారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి సమస్యను నా సమస్యగా తీసుకొని నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దగ్గు సునీత గెలుపు ఖాయం అన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 13వ వార్డులో ఆమె ప్రచారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఆత్మహత్యాయత్నం నుంచి యువకుడిని రక్షించిన చవారియా కరణ్ సింగ్ మానవతకు నిదర్శనం





**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోనీ కల్పనా బేకరీ జంక్షన్ వద్ద, 1వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఓ యువకుడు తనపై పెట్రోల్ లేదా డీజిల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోవాలనే తప్పుడు నిర్ణయం తీసుకున్న ఘటన కలకలం సృష్టించింది. ఈ ఘటనను గమనించిన చవారియా కరణ్ సింగ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి, ఆ యువకుడిని రక్షించి అంబులెన్స్‌కు ఫోన్ చేసి, ఆ యువకుడికి ప్రాథమిక సహాయం అందించారు. అనంతరం అతడిని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ ప్రాణాన్ని కాపాడిన కరణ్ సింగ్‌ను స్థానికులు అభినందించారు. ఆయన చేసిన సేవ మానవత్వానికి నిదర్శనంగా నిలిచిందని ప్రశంసించారు. ఈ ఘటనతో మరోసారి సమాజంలో మానవ విలువలు, సేవాభావం ఎంత ముఖ్యమో స్పష్టమైంది.

# ఉప్పల్ ప్రైస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం కమిటీ



**ఉప్పల్ ఫిబ్రవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ ప్రైస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రమా కిషోర్ ని మరియు కమిటీ సభ్యులను ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతైనా ఉందని సమాజంలో జరిగే అని విషయాలను ప్రజలకు తెలియజేస్తూ అభివృద్ధి మరియు సమస్యలను ఎత్తి చూపుతూ ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే భాధ్యతను వారు నిర్వహిస్తారని అన్నారు. చిల్కానగర్ శివాలయం పున్నరునిర్మాణంలో కూడా పాత్రికేయు సోదరుల సహాయ సహకారాలు ఉండాలని ఆలయకమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉప్పల్ ప్రైస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మరియు ఆలయకమిటీ సభ్యులు జెల్లీ మోహన్, గోనె అంజయ్య, గోపాల్ రెడ్డి, కావాలి నర్సింహ్మా, మాస శేఖర్, పైడిపాల గౌరయ్య, దండు అంజయ్య, పోలోజు శ్రీనివాస్ చారి, రుద్రరపు శంకర్, మాడుగుల శ్రీనివాస్ యాదవ్, కాసుల రామకృష్ణ, మల్లేష్ ముదిరాజ్, నాని ముదిరాజ్, పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీలో హోరాహోరీ పోరు

**• 21వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా బండారి గిరి ప్రసాద్**







**పరకాల ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో కౌన్సిలర్ ఎన్నికలు నువ్వా నేనా అన్నట్టుగా ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు అన్నీ బరిలో నిలిచి, ఎక్కడా తగ్గేదేలే అన్న ధోరణితో ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహిస్తున్నాయి. ఈ కోణంలో 21వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బండారి గిరి ప్రసాద్ బరిలోకి దిగారు. సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన గిరి ప్రసాద్, సమాజంలో సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. ఎవరికైనా ఆపద కలిగితే ముందుండి సహాయం చేసే స్వభావం తో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న గిరి ప్రసాద్, 21వ వార్డులోని ప్రతి సమస్యను తన పరిజ్ఞానం, అనుభవంతో పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగునీరు, రహదారులు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని ఈ సందర్భంగా గిరి ప్రసాద్ భరోసా ఇచ్చారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ



**చిట్యాల ఫిబ్రవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజకుమార్ –అనూష దంపతుల పుత్రిక అయిన హన్విక కరుణ వేదనకు హాజరై చిన్నారి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు.చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య.బీసీ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్. చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధరి రవి. దబ్బెట రవి. 12వ వార్డ్ సభ్యులు శనిగరపు మొగిలి. ఆరేపల్లి నరసింహా రాములు. బుర్ర రాములు. బుర్ర నాగరాజు కట్టగాని నవీన్. ఉయ్యాల రమేష్. బండి రాజు అల్లం రాజు.బుర్ర మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి జన్మదిన వేడుకలు





**ఉప్పల్ ఫిబ్రవరి 06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ మెదక్, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ ముదిరాజ్, అడ్వకేట్ రాము, యమ గాని సత్యం గౌడ్, దుద్దుల సతీష్ గౌడ్, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం అందరం ఏకతాటి పైకి రావాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు.

## నర్సంపేటలో మున్సిపల్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**నెక్కొండ ఫిబ్రవరి 06(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 09 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి ప్రవళిక–.సందీప్ ల గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం టీపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మరియు నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.



# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

### జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఈ చిన్నచూపు.?

### అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎంపానల్ చేయాలి

### నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్

### పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి

### రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?

**హైదరాబాద్ ఫిబ్రవరి 06(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.**ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.?** లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.**ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?** ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.? ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.?జిల్లా డిపిఆర్ఓ ల వద్ద జిల్లాలో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.?దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు. **చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?** గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.?ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది,"చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని"పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు,చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు,ఇదేనా ప్రజా పాలన.?ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.?జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి,మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. **నచ్చినవారికి అక్రిడేషన్, ప్రశ్నించేవారికి నిరాకరణ..** జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలనిప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి.చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదువారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమేప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

# మహిళా, శిశు సంక్షేమానికి శుక్రవారం సభ

### ● ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**రామడుగు, 06 ఫిబ్రవరి (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం లోనితిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగామందులుపొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుల సంరక్షణ, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు పోషకాహారం, వైద్య న్యాయ సలహాలు వంటివి వివరిస్తున్నామని అన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణ పై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు నాలుగుసార్లు ఏ.ఎన్.సి పరీక్షలు, ఖరీదైన టీపా స్కానింగ్ వంటివి ఉచితంగా చేసి మందులు అందజేస్తారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు.తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను ఎక్కువ శాతం మంది వినియోగించుకోవడం మంచి విషయమని తెలిపారు. గ్రామంలో 30 సంవత్సరాల దాటిన వాళ్లు 800 మంది ఉండగా 127 మంది బీపీ మందులు, 58 మంది షుగర్ గోలీలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్వీకరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యారని తెలిపారు.అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, తహసీల్దారు రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, ఉపసర్పంచ్ కట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో కేసు విచారణ జరిపిన న్యాయమూర్తి..



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసులు దాఖలు చేసిన కేసు కోర్టులో విచారణకు రాగా వృద్దురాలు అయిన ఫిర్యాది అణువోజు రాజేశ్వరికి పక్షవాతం రావడంతో ఆమెను శుక్రవారం అంబులెన్స్ లో కోర్టుకు తీసుకొని రాగా ఆమె యొక్క వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ భానోత్ రాజేశ్వర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాది సమక్షంలో అంబులెన్సు లో స్వీకరించటం జిల్లా కోర్టు ఆవరణలో జరిగింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే చిగురు మామిడికి చెందిన అనువోజు రాజేశ్వరికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. వారికి పెళ్లిళ్లు కావాటంతో పాటు ఆమె భర్త చనిపోవడంతో ఒంటరిదయింది. తనని ఉద్యోగి అయిన కొడుకు అణువోజు వెంకటేశ్వర్లు పట్టించుకోకపోవడంతో ఇబ్బందుల్లో ఉన్న ఆమె ఆర్డిఓ వద్ద కొడుకు పై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు విచారించిన ఆర్డీవో వెంకటేశ్వర్లు నెలకు 4000 రూపాయలు పోషణ నిమిత్తం తల్లికి చెల్లించాలని తీర్పునిచ్చారు. కొడుకు డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బందుల్లో ఉన్న ఆమె చిగురుమామిడి పోలీసులకు కొడుకు పై ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు పై కొడుకు వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరిపి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణకు రాగా ఫిర్యాది రాజేశ్వరి యొక్క సాక్ష్యం కోర్టు స్వీకరించాల్సి ఉంది. పక్షవాతం వచ్చి ఆమె రాలేని పరిస్థితిలో ఉండగా అంబులెన్స్ లో ఆమెను కోర్టుకు తీసుకొని వచ్చారు. అంబులెన్స్ లో ఉన్న ఆమె వద్దకు మెజిస్ట్రేట్ వెళ్లి ఆమె యొక్క వాంగ్మూలాన్ని ప్రాసి క్యూటరు వీరస్వామి, న్యాయవాది టీ వేణుగోపాల్ ల సమక్షంలో అంబులెన్స్ లోనే రికార్డ్ చేశారు. ఫిర్యాది రాజేశ్వరి కొడుకు వెంకటేశ్వర్లుకు వ్యతిరేకంగా సాక్షం చెప్పడం గమనార్హం.

# అధైర్య పడొద్దు మేమంతా ఉన్నాం

### ● పగడాల నాగరాజుకు ధైర్యం చెప్పిన తోట రామారావు

### ● ములాఖాత్‌లో పగడాల నాగరాజును పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అధైర్య పడొద్దు మేమంతా ఉన్నాం.. అంటూ ఖమ్మం దానవాయిగూడెం సబ్ జైల్ లో ఉన్న పగడాల నాగరాజుకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావును సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం చేస్తున్నటువంటి ద్వంద వైఖరికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఆ నిరసన కార్యక్రమానికి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొని నిరసన తెలియజేస్తున్న సందర్భంలో జరిగిన తోపులాటలో పోలీస్ అధికారులు అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేయటం జరిగిందన్నారు. గత మూడు రోజుల నుంచి ఖమ్మం జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న పగడాల నాగరాజును శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు ములాఖాత్ సందర్శనలో భాగంగా వారిని కలిసి మేమంతా ఉన్నామన్న ధైర్యాన్ని కల్పించి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ ములాఖాత్ కార్యక్రమంలో మాజీ కాన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, నరసింహారావు, పెంటు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిలుకోయలపాడులో ఆదర్శ యూత్ నూతన కమిటీ ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా బాలిన రవికుమార్, కార్యదర్శిగా నాగటి వెంకటేష్ ఎన్నిక**

**చిలుకోయలపాడులో ఆదర్శ యూత్ నూతన కమిటీ ఏకగ్రీవం**

**అధ్యక్షుడిగా బాలిన రవికుమార్, కార్యదర్శిగా నాగటి వెంకటేష్ ఎన్నిక**





**మహబూబాబాద్/సీరోల్ ప్రతినిధి (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాంతీయ యువత అభివృద్ధి, సామాజిక సేవలే లక్ష్యంగా పనిచేస్తున్న ఆదర్శ యూత్ సంస్థకు చిలుకోయలపాడు గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధ్యక్షుడిగా బాలిన రవికుమార్‌ను, కార్యదర్శిగా నాగటి వెంకటేష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా విస్తృత కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కమిటీలో ఉపాధ్యక్షులుగా పసలాది ప్రసాద్ కన్వీనర్ నాగాటి ప్రభాకర్ , సహాయ కార్యదర్శి పసలాది భాస్కర్, కోశాధికారిగా నాగటి వీరన్న సలహాదారుడు కొమరగిరి సత్యనారాయణ ,సోషల్ మీడియా గొల్లగోపు.లింగరాజుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బాలిన రవికుమార్, కార్యదర్శి నాగటి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ యువతను సంఘటితం చేస్తూ సామాజిక సేవల కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. రక్తదాన శిబిరాలు, క్రీడా పోటీలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి పనుల్లో యువత చురుకుగా పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.ఆదర్శ యూత్ సంస్థను మరింత బలోపేతం చేసి, గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు, సీనియర్ యువ నాయకులు, స్థానిక ప్రముఖులు, అభిమానులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ప్రాంతీయ యువత అభివృద్ధి, సామాజిక సేవలే లక్ష్యంగా పనిచేస్తున్న ఆదర్శ యూత్ సంస్థకు చిలుకోయలపాడు గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధ్యక్షుడిగా బాలిన రవికుమార్‌ను, కార్యదర్శిగా నాగటి వెంకటేష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా విస్తృత కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కమిటీలో ఉపాధ్యక్షులుగా పసలాది ప్రసాద్ కన్వీనర్ నాగాటి ప్రభాకర్ , సహాయ కార్యదర్శి పసలాది భాస్కర్, కోశాధికారిగా నాగటి వీరన్న సలహాదారుడు కొమరగిరి సత్యనారాయణ ,సోషల్ మీడియా గొల్లగోపు.లింగరాజు ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బాలిన రవికుమార్, కార్యదర్శి నాగటి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ యువతను సంఘటితం చేస్తూ సామాజిక సేవల కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. రక్తదాన శిబిరాలు, క్రీడా పోటీలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి పనుల్లో యువత చురుకుగా పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.ఆదర్శ యూత్ సంస్థను మరింత బలోపేతం చేసి, గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు, సీనియర్ యువ నాయకులు, స్థానిక ప్రముఖులు, అభిమానులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# చురుకైన వేగం మెరుగైన వైద్యం అందించాలి

● వాహనాల ఆకస్మిక తనిఖీ ● మానవ వనరుల ముఖ్య అధికారి కిరణ్ కిషోర్





**సత్తుపల్లి, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అత్యవసర పరిస్థితులలో తమ పనితీరు పట్ల అప్రమత్తంగా ఉంటూసిబ్బంది ఎల్లవేళలా చురుకైన వేగం మెరుగైన వైద్యం అందించాలని మానవ పనులు ముఖ్య అధికారి కిరణ్ కిషోర్ అన్నారు.తెలంగాణ గ్రీన్ హెల్త్ సర్వీస్ వాహనములను మానవ వనరుల ముఖ్య అధికారి కిరణ్ కిషోర్ సత్తుపల్లి లో ఆకస్మికముగా శుక్రవారం తనిఖీ చేపట్టారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 108, 102 ( అమ్మ ఒడి),1962 ( పశు సంచార వాహనం, పార్థివ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాల పనితీరు ఉద్యోగుల హాజరు పరిశీలించారు. సిబ్బంది పనితీరు, నెలవారీ కేసుల సంఖ్య, జిల్లాలో స్థానికంగా ఉంటున్న అధికారుల పనితీరును, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.వాహనాలలో ఉన్న పరికరాలను మందులను,గడువు తేదీలను పరిశీలించారు. సకాలంలో క్షతగాత్రులను చేరుకోవాలని తగిన సలహాలను సూచించారు. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బందికి చురుకైన వేగంతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉంటున్న జిల్లా మేనేజర్ ను ప్రోగ్రాం మేనేజర్ ను వాని పనితీరును బట్టి అభినందించారు. ఈ తనిఖీలో ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను 24 గంటలు నిరంతరము అందుబాటులో పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల కృషి అభినందనీయం



**- తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్**

**- ఘనంగా 'తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం' ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పరిరక్షణకు గ్రామీణ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ అన్నారు. ఖమ్మం నగరంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆ సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో పేద, ధనిక, కులం, మతం, ప్రాంతం అనే భేదాభిప్రాయాలు లేకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణలో మా గ్రామీణ వైద్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను, వారి త్యాగాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి శిక్షణా తరగతులు నిర్వహించి భద్రత కల్పించాలని కోరారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరభద్రం, రాష్ట్ర అధికార ప్రతినిధి నగేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు నరసింహారావు, జిల్లా అధ్యక్షులు మరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరావు, జిల్లా న్యాయ సలహాదారి కాకటి కరుణాకర్, కోశాధికారి కమర్తపు వీర నాగేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి షేక్ సిద్దు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణా రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి సంపత్, ఖమ్మం రూరల్ కార్యవర్గ సభ్యుడు షేక్ ఫైసల్, కొనిజర్ల మండల కార్యవర్గ సభ్యుడు దర్నాల లోకేష్, తిరుమలాయపాలెం మండల కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, కొనిజర్ల మండల కార్యవర్గ సభ్యులు దొండ రాంబాబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీ

● 8వ వార్డులో 'బాటరీ టార్చి' వెలుగులు..

● బందు సుజాత క్రాంతి ప్రచారానికి జనాదరణ





**జయశంకర్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ 8వ వార్డు ఎన్నికల ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. ఇన్నాళ్లూ ప్రధాన పార్టీల మధ్యే పోటీ అనుకున్న విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ, స్వతంత్ర అభ్యర్థి బందు సుజాత క్రాంతి తన 'బాటరీ టార్చ్' గుర్తుతో వార్డులో చీకట్లను చీల్చుకుంటూ దూసుకుపోతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంపై విసిగిపోయిన ప్రజలు, ఈసారి స్వతంత్ర గళానికి జై కొట్టే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. 8వ వార్డులో కొత్త చరిత్ర లిఖించబడటం ఖాయంగా కనిపిస్తున్నట్లు పలువురు భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా 8వ వార్డులో అభివృద్ధి అనేది ఎండమావిగానే మిగిలిపోయిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడం తప్ప, గెలిచిన తర్వాత వార్డు సమస్యలను గాలికి వదిలేశారనే అసంతృప్తి ఓటర్లలో స్పష్టంగా కనిపిస్తోందని విమర్శకుల అంచన. మురికి కాలువలు, తాగునీటి కష్టాలు, కోతుల బెడద, నుంచి విముక్తి లభిస్తుందని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆ వార్డు ఓటర్లు అభిప్రాయపడుతున్నట్లు పలువురు భావిస్తున్నారు. **వార్డులో దూసుకుపోతున్న 'బాటరీ టార్చ్'** తన గుర్తు అయిన 'బాటరీ టార్చ్' ను చేతబూని ప్రతి ఇంటికి చేరుతున్న 'సుజాత – క్రాంతి'ని ఓటర్లు ఆదరిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. పార్టీ బేషజాలు లేకుండా, సామాన్యురాలిగా ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ సమస్యలను నమోదు చేసుకోవడం ఓటర్లలో నమ్మకాన్ని పెంచుతోంది. ధనబలం, అంగబలం ఉన్న పార్టీలు ఒకవైపు సామాన్యురాలిగా ఎన్నికల బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి మరోవైపు అనే తరహాలో 8వ వార్డు ప్రచారం సాగుతున్న పరిస్థితి. కేవలం జనం బలాన్నే నమ్ముకుని స్వతంత్ర అభ్యర్థి బందు సుజాత క్రాంతి సాగిస్తున్న ఈ ఎన్నికల పోరాటం రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తోందని పలువురు భావిస్తున్నారు. ఈసారి 8వ వార్డు ఓటర్లు చాలా స్పష్టమైన ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీల పేర్లు చెప్పి కాలయాపన చేసే వారికంటే, తమ సమస్యల కోసం పోరాడే స్వతంత్ర అభ్యర్థికి అవకాశం ఇవ్వడమే మేలని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా యువత మరియు మహిళలు సుజాత క్రాంతి వైపు మొగ్గు చూపుతుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శిబిరాల్లో కలవరం మొదలైందనే అభిప్రాయాలు వినిపించడం గమనార్హం.

# రైతు బంధు, రైతు బీమాతో రైతన్నలకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్





**మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**రాష్ట్రం లో తాగు, సాగునీటి కష్టాలు, విద్యుత్ కోతలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్**

**మున్సిపల్ ఎన్నికల్లో బీ.ఆర్.యస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించండి**

**ఒక కట్ట యూరియా ఇవ్వలేని వాళ్లు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం**

**కేసీఆర్ హయాంలో రైతన్నల కుటుంబాల్లో ప్రతి రోజు పండుగ వాతావరం ఉండేది**

**మాజీ ఎమ్మెల్యే సండ్రతో కలసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో మాజీ ఎంపీ నామ**

**కల్లూరు, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశం లో ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు బీమాతో రైతన్నలకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు, కప్పలబంధం , పలు వార్డులలో అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత రాష్ట్రం లో తాగు, సాగు నీరు తో పాటుగా కరెంట్ కష్టాలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ.6000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ప్రశ్నించారు. ఒక కట్ట యూరియా ఇవ్వలేని వాళ్లు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని నామ అన్నారు. కేసీఆర్ హయాం లో రైతన్నల కుటుంబాల్లో ప్రతి రోజు పండుగ వాతావరం ఉండేదన్నారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ', షాదీ ముబారక్ పథకాల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని, దానికి తులం బంగారం కలిపి ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీరు, సాగునీరు, విద్యుత్ కోతలు లాంటి సమస్యలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం దేశం లో అగ్రగామిగా ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కూడా వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మి ప్రజలకు నిత్యం అందుబాటులో వుండే సండ్రను ఓడించారని ఇప్పుడు అందరూ అర్థం చేసుకుని బాధపడడం జరుగుతుందని నామ అన్నారు. కల్లూరు మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 20 మంది అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను నామ, సండ్ర కోరారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కొండగట్టు వేములవాడ

# ఆలయాల అభివృద్ధికి ఒక్క పైసైనా తెచ్చావా..?

● వేములవాడకు మోడీ స్వయంగా వచ్చినా నయా పైసా మంజూరు చేయలే.. ● హిందువుల ఓట్ల జపం తప్ప అభివృద్ధి ఏది...? ● బీఆర్ఎస్ బిజెపిల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.. ● అంతర్గత ఒప్పందంతో పరస్పర సహకారం.. ● వారికి ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పండి.. ● బీఆర్ఎస్ కార్పొరేటర్లు భూకబ్జాలు దోపిడీలతో కోట్లు దండుకున్నారు. ● కొందరు కండవాలు మార్చుకుని బిజెపి నుంచి పోటీ చేస్తున్నారు. ● కండువాలు మారాయి తప్ప వారి బుద్ధి మారలేదు. ● ప్రజలు గమనించాలి.. ● కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం ● మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి ● చొప్పదండి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం.. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ద్విగుణీకృత అభివృద్ధి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికలు రాగానే రాజకీయ పరిమితిలో విషయాలను వివరించుకోవడం సహజమని, ప్రజల ముందు వాస్తవాలను ఉంచడం ప్రజాస్వామ్యంలో భాగమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు తనను ఇంచార్జ్‌గా నియమించిన నేపథ్యంలో గత రెండు రోజులుగా స్థానికంగా పర్యటిస్తున్నానని, ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని విషయాలను తెలియజేయడానికి మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంతో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఉట్కూరు నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లలో కార్పొరేటర్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించి, తరువాత వారిని పార్టీలలో చేర్పించుకున్న ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు.డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పిన బీజేపీ నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కరీంనగర్ కార్పొరేషన్‌లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే నిజమైన ద్విగుణీకృత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక నాయకులు ఢిల్లీలో ఒక మాట, గల్లీలో మరో మాట మాట్లాడితే ప్రజలు నమ్మరని విమర్శించారు.మంత్రులుగా ఉన్నప్పుడు కరీంనగర్ నగరానికి ఏ అభివృద్ధి చేశారు అని ప్రశ్నించిన ఆయన, వారి అసమర్థ పాలన వల్ల నగరం అభివృద్ధిలో వెనుకబడిందని ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. స్మార్ట్ సిటీ నిధుల్లో రాష్ట్రం తన వంతు వాటాను పన్నుల రూపంలో చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నికలు రాగానే కులాలు, మతాలు, దేవుళ్ల పేర్లతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప బీజేపీ చేసిన పని ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ పాలనలో సామాన్యులు కనీస అవసరాలకే ఖర్చు చేయలేని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వరదల సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.గతంలో అక్రమ అరెస్టులు జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, నిరసన తెలిపిన మంద కృష్ణ మాదిగని అరెస్టు చేసిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. పదేళ్లలో జరిగిన తప్పులను ప్రశ్నిస్తే రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు సంపాదించి దొంగ యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేసిన విషయం వాస్తవమేనని పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే ఈ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు.తెలంగాణ విభజన చట్టంలో ఉన్న అంశాలపై పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు.కరీంనగర్ నగర అభివృద్ధి కోసం ఎం డంప్ యార్డ్‌ను సిటీ ఆవరణలో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో జరగని అనేక అభివృద్ధి పనులను కేవలం రెండేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా కూడా ప్రస్తుత ప్రభుత్వం సవరణలు చేస్తూ మెరుగైన పాలన అందిస్తున్నదని, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అమలులోకి వచ్చాయని, ముఖ్యంగా ప్రజలకు స్వేచ్ఛ లభించిందని తెలిపారు.దేశ అభివృద్ధికి కొత్త చట్టాలు తీసుకువచ్చి పేదలకు అండగా నిలిచిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కరీంనగర్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.కేంద్రమంత్రి గా వ్యవహరిస్తున్న బండి సంజయ్ కొండగట్టు వేములవాడ ఆలయాల అభివృద్ధికి ఒక పైసైనా మంజూరు చేయించావా అని డిసిసి అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రశ్నించారు. నిధులు మంజూరు చేసే సత్తా లేదనీ, ఎన్నికల సందర్భంగా హిందూ జపం పేరిట ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చావో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ వేములవాడకు వచ్చి ఆలయ అభివృద్ధికి నయా పైసా కూడా మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ప్రజలంతా భారతదేశంలోనే వేములవాడ దేవాలయం గొప్ప ఆలయంగా మారుతుందని ప్రజలంతా భావించారని పేర్కొన్నారు. కానీ ప్రధాని వచ్చి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. బిజెపి నేతలకు మత విద్వేషాలు రెచ్చగొడుతూ హిందువుల ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదని మండిపడ్డారు. బిజెపి బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందంతో పరస్పరం సహకరించుకుంటున్నాయని ఇరు పార్టీలు కలిసి కరీంనగర్ ను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కరీంనగర్ ను సర్వనాశనం చేసింది ఇరు పార్టీలేనని మండిపడ్డారు. తాజాగా ఇరు పార్టీల నాయకులు ప్రజలను మోసం చేసేందుకు మాయమాటలతో ముందుకు వస్తున్నారని వారి పట్ల కరీంనగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో గత బీఆర్ఎస్ కార్పొరేటర్లు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డారని భూములను కబ్జాలు చేశారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు స్మార్ట్ సిటీ పేరిట దండుకున్నారని విమర్శించారు. మళ్లీ కొందరు టిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరి ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని పేర్కొన్నారు. మారింది కండువా గాని వారి బుద్ధి మారలేదని ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించి బిజెపి టిఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. గత దశబ్ద కాలంగా బీఆర్ఎస్ బిజెపి నేతలు కలిసిపోయి కరీంనగర్ ను సర్వనాశనం చేశారని దుయ్యబడ్డారు. ప్రజలందరికీ ఈ విషయం తెలుసని మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ద్వారా కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి చెందుతాయని పెద్ద ఎత్తున నిధులు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. తద్వారా మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో ప్రగతి పతంలో ముందుకెళ్తాయని మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించారని కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులము అందరం సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. కచ్చితంగా కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని మేడిపల్లి సత్యం ధీమా వ్యక్తం చేశారు. ఆకారపు భాస్కర్ రెడ్డి, ఏం డి తాజ్, సిరాజు హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, కుంభాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


---

## గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజలకు

# సేవ చేసుకుంటా...

● 24వ వార్డులో 5సం.రాలు ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ఫ్రీ

● బిజెపి 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నునావత్ భాన్యా నాయక్



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసుకుంటానని బిజెపి 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నునావత్ భాన్యా నాయక్ అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి నునావత్ భాన్యా నాయక్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాన్యా నాయక్ మాట్లాడుతూ... 24వ వార్డులో కమలం గుర్తుపై ఓటువేసి గెలిపిస్తే 24వ వార్డు ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసుకుంటానని, పేద ప్రజలకు 5సం.రాలు ప్రతి ఇంటికి మిరల్ వాటర్ ఫ్రీగా ఇస్తానని, కుటుంబంలో ఎవరైనా చనిపోతే రూ. 10వేలు ఆర్థిక సాయం చేస్తానని, అదేవిధంగా నిరుపేద ఆడపిల్ల వివాహానికి రూ.10వేలు కానుక ఇస్తానని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే ప్రతి సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తానని, 24వ వార్డులో అభివృద్ధికి నేను ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గత కొన్ని రోజులుగా రోజుకి 700 కుటుంబాలకు మినరల్ వాటర్ ఫ్రీగా అందిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా 24వ డివిజన్ లో మంచినీటి సరఫరా, డ్రైనేజీ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమం, వీధిలైట్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను దగ్గరుండి చక్కబెడతానని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## బెదిరింపులకు కాలం చెల్లింది...

# బీజేపీ అంటేనే ధర్మం, అభివృద్ధి

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాలనీలో రోడ్లు ఎందుకు వేయలేదు..?**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ మీ మాయ మాటలు .... ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**కాంగ్రెస్‌బీఆర్ఎస్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజం**

**బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని హోటల్ మహాశయులకు పిలుపు**





**షాద్ నగర్,ఫిబ్రవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** షాద్‌నగర్ పట్టణంలో ఇకపై బెదిరింపుల రాజకీయాలకు చోటులేదని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అధిపతులని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మల్లికార్జున కాలనీలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో 9వ వార్డు బీజేపీ అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూడఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదుడ మీ ఓటు మీ హక్కు అని స్వచ్ఛందంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా కాలనీల్లో రోడ్లు లేవని, డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయని, తాగునీటి ఇబ్బందులు తీరలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.**దొంగ హామీలతో కాంగ్రెస్ మోసం** దొంగ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఒప్పంద రాజకీయాలు చేస్తూ ప్రజల సమస్యలను మర్చిపోయారని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతి వ్యవహారాలపై విచారణ పేరుతో కాలయాపన మాత్రమే చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయపెట్టే భాష మాట్లాడుతున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే షాద్‌నగర్ ప్రజలు ధైర్యంగా ఉంటారని, ఇలాంటి బెదిరింపులకు లొంగబోరని ధీమా వ్యక్తం చేశారు.**బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం** దోచుకోవడం, దాచుకోవడమే కాంగ్రెస్ అజెండా. బీజేపీ అంటే సేవ, నిబద్ధత, పారదర్శక పాలన అని తెలిపారు.9వ వార్డు అభ్యర్థి అశోక్‌ను గెలిపిస్తే ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. **బిఆర్ఎస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు** కారు గుర్తు అంటారుడ కానీ ఆ కారుకు నాలుగు టైర్లు కూడా లేవు. ఒక టైర్ కేటీఆర్, ఒకటి హరీష్ రావు, ఇంకొకటి కవిత, మరొకటి కేసీఆర్. అందరూ తమ తమ దారులు చూసుకున్నారు. ప్రజల కోసం ఆ కారు కదలడం లేదని ఎద్దేవా చేశారు.కేంద్ర నిధులతోనే అభివృద్ధి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనైనా, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనైనా రాష్ట్రానికి వచ్చిన నిధులు కేంద్రం నుంచేనని స్పష్టం చేశారు. పేరు మాత్రం వారు పెట్టుకుంటున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని, హైస్పీడ్ రైలు ఎలివేటెడ్ కారిడార్, జాతీయ రహదారుల విస్తరణతో రవాణా అభివృద్ధి సాధ్యమైందన్నారు. షాద్‌నగర్ ప్రాంతం కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో దోపిడీ పాలన రాష్ట్ర మంత్రులు శాఖలు పంచుకుని దోపిడీకి పాల్పడుతున్నారని, తెలంగాణను రియల్ ఎస్టేట్ కంపెనీలా మార్చారని ఆరోపించారు. ఉద్యోగులకు పెండింగ్ డిఏలు, రిటైర్డ్ సిబ్బందికి బకాయిలు చెల్లించడం లేదన్నారు.**బీజేపీ అభ్యర్థులను గెలిపించండి... అభివృద్ధి నా బాధ్యత** ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, తెలంగాణ భవిష్యత్తుకు నిర్ణయించేవని,బీజేపీ అభ్యర్థులను గెలిపించండిడ షాద్‌నగర్ అభివృద్ధి మా బాధ్యత. ధర్మానికి ఓటు వేయండిడ కమలం గుర్తుకు ఓటేసి మార్పు తీసుకురండని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోసారి విశ్వవిజేతగా భారత్...

● అండర్19 వరల్డ్ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై గ్రాండ్ విక్టరీ ● అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల తేడాతో భారత్ ఘనవిజయం ● కేవలం 80 బంతుల్లో 175 పరుగులతో విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ● భారీ లక్ష్యఛేదనలో ఫల్కనర్ (115) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఇంగ్లండ్‌కు తప్పని ఓటమి

● టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో అపజయం ఎరుగకుండా టైటిల్ నెగ్గిన టీమిండియా



అండర్-19 క్రికెట్‌లో భారత యువ జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హరారే వేదికగా జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా రికార్డుస్థాయిలో ఆరోసారి అండర్-19 ప్రపంచకప్‌ను ముద్దాడి చరిత్ర సృష్టించింది. తొలుత బ్యాటింగ్‌లో పరుగుల సునామీ సృష్టించి, ఆపై బౌలింగ్‌లో అద్భుతంగా రాణించి ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసింది.భారత్ నిర్దేశించిన 412 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. బెన్ డాకిన్స్ (66), బెన్ మేయస్ (45) వేగంగా పరుగులు సాధించారు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టారు. ఒక దశలో 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. ఈ సమయంలో కాలెబ్ ఫల్కనర్ (67 బంతుల్లో 115) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 9 ఫోర్లు, 7 సిక్సర్లతో అద్భుత శతకం బాది ఒంటరి పోరాటం చేశాడు. అతనికి జేమ్స్ మింటో (28) నుంచి కొంత సహకారం లభించినా, అది గెలుపునకు సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ పోరాటం 40.2 ఓవర్లలో 311 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబ్రీష్ 3 వికెట్లతో సత్తా చాటగా, కనిష్క్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 భారీ సిక్సర్లతో ఏకంగా 175 పరుగులు చేసి ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోరుకు బలమైన పునాది పడింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (53) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించగా, వేదాంత్ త్రివేది (32), విహాన్ మల్హోత్రా (30), వికెట్ కీపర్ అభిగ్యాన్ కుండు (40) విలువైన పరుగులు జోడించారు. చివర్లో కనిష్క్ చౌహాన్ (20 బంతుల్లో 37 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3 వికెట్లు తీశాడు.భారత్ గతంలో 2000, 2008, 2012, 2018, 2022లో అండర్-19 కప్ ను గెలిచింది. ఇప్పుడు రికార్డు స్థాయిలో ఆరోసారి కప్ సాధించి, అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో తన తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాలను చేతబూని మైదానంలో సంబరాలు జరుపుకున్నారు.

# వరల్డ్ రికార్డులు బద్దలుకొట్టిన వైభవ్

హరారే వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత యువ జట్టు బ్యాట్‌తో పెను తుఫాన్ సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన తుది సమరంలో తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. ఫైనల్ మ్యాచ్ అనే ఒత్తిడిని ఏమాత్రం లెక్కచేయని భారత ఆటగాళ్లు స్కోర్ బోర్డు పరుగులు పెట్టేలా చేశారు. వచ్చిన వాళ్లు వచ్చినట్లు బాదుతూ.. మొత్తంగా 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయిన టీమిండియా 411 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయం సాధించాలంటే 412 పరుగులు చేయాల్సిందే. ఈ మ్యాచ్‌కు అసలు హీరోగా నిలిచిన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. తొలి ఓవర్లలోనే ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించిన వైభవ్ ఇంగ్లాండ్ బౌలింగ్ దాడిని పూర్తిగా చీల్చిచెండాడు. కేవలం 55 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ఫైనల్ మ్యాచ్‌కు కావాల్సిన మజాను అందించాడు. శతకం తర్వాత కూడా ఆగకుండా మరో గేర్ వేసిన అతడు 25 బంతుల్లోనే 75 పరుగులు జోడించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. చివరకు క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగినా అతడి ఇన్నింగ్స్ మ్యాచ్ దిశను పూర్తిగా భారత్ వైపుకు తిప్పింది. వైభవ్ ఇన్నింగ్స్ గణాంకాలు చూస్తే ఏ స్థాయి విధ్వంసం జరిగిందో అర్థమవుతుంది.



# స్మృతి మంధానకు కోహ్లీ స్పెషల్ విషెస్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్‌గా నిలవడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. అద్భుతమైన విజయం సాధించిన ఆర్సీబీ మహిళల జట్టుకు, మేనేజ్‌మెంట్‌కు విరాట్ శుభాకాంక్షలు తెలిపాడు. కెప్టెన్ స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టును చూసి గర్వపడాలని అన్నాడు. రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారని అభినందించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశాడు.'రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టు, మేనేజ్‌మెంట్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి మీరు నిజమైన అర్హులు. ఈ అద్భుతమై క్షణాలను ఆస్వాదించండి' అని విరాట్ కోహ్లీ ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేస్తూ రాసుకొచ్చాడు. మహిళల జట్టు నెగ్గడంతో విరాట్ పోస్టు పెట్టడంపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో తమ జట్టు కూడా ఇదే రిపీట్ చేయాలని ఆశిస్తున్నట్లు కామెంట్లు పెడుతున్నారు.ఈ ఫైనల్‌లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన (87 పరుగులు, 41 బంతుల్లో) సూపర్ ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే మంధాన జ్వరంతో బాధపడుతూనే ఈ మ్యాచ్‌లో బరిలో దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ తెలిపాడు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ జట్టు కోసం బరిలో దిగడాన్ని ఆయన కొనియాడాడు. ఈ మేరకు మ్యాచ్ అనంతరం ప్రెస్‌మీట్‌లో రంగరాజన్ చెప్పాడు. 'ఫైనల్ మ్యాచ్‌లో మంధాన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మంధాన తీవ్రమైన ఫ్లూతో బాధ పడుతోంది. చాలా అనారోగ్యంగా ఉంది. కానీ ఆ ప్రభావం మ్యాచ్ మీద పడలేదు. దీని గురించి నేను ఆమెతో మాట్లాడినప్పుడు, 'ప్రాబ్లమ్ ఏం లేదు, నేను ఆడతాను' అని చెప్పింది. గత ఏడాది కాలంగా ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయిత ఆమె ఈ రోజు ఆడిన ఇన్నింగ్స్‌ను వర్ణించడానికి మాత్రం నాకు మాటలు చాలడం లేదు. మంచి టైమింగ్‌తో బ్యాటింగ్ చేసింది. వీలు చిక్కినప్పుడు ఎటాకింగ్ మోడ్‌లోకీ మారింది. బ్యాటింగ్‌లో ఆమె ఒక మేధావి. తన ఆటను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రంగరాజన్ పేర్కొన్నాడు.

# ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు

## - టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు.న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు.తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా ఆడించింది. మూడో స్థానంలో ఆడిన తిలక్ వర్మ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాతో మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్‌ను ఓపెనింగ్ స్లాట్ గురించి ప్రశ్నించగా.. ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని చెప్పాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎంతో ప్రయోజకరమవుతుందని అభిప్రాయపడ్డాడు.'గత కొన్ని మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. దేశవాళీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దూకుడుగా ఆడి తన జట్టును విజేతగా నిలబెట్టాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. వార్మప్ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా వచ్చాడు. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా అదే దూకుడు కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఏ స్థానంలో ఆడించినా.. తన జోరు కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 46 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 24 మాత్రమే. 2025 నుంచి టీ20ల్లో ఓపెనర్‌గా అతను 11 ఇన్నింగ్స్‌లలో 12.18 సగటుతో కేవలం 134 పరుగులు మాత్రమే సాధించాడు, అత్యధిక స్కోరు 37. మరోవైపు ఇషాన్ కిషన్..



# ఇంకోసారి ఆలోచించండి- లేదంటే భారీగా నష్టపోతాం

టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించడంతో ఈ అంశం క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో తమ వైఖరి ఇదేనని పాక్ చెప్పినప్పటికీ, ఐసీసీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే దీనిపై శ్రీలంక క్రికెట్ బోర్డు (రాజ) స్పందించింది. భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ ఆలోచనను పునఃపరిశీలించాలని కోరుతూ ఓ లేఖ రాసినట్లు తెలిసింది. ఇలాంటి చర్యలు భారీగా ఆర్థిక నష్టాలకు దారితీయవచ్చని లేఖలో ఎస్ఎల్‌సీ పేర్కొంది.'ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి మా దేశం ఎంతో ఆసక్తిగా ఉంది. శ్రీలంకలో జరగనున్న అన్ని మ్యాచ్‌లకు సంబంధించి ఆతిథ్య ఏర్పాట్లు, భద్రతా సన్నాహాలు, టికెట్ల అమ్మకాలు ఇప్పటికే పూర్తయ్యాయి.



# టీమిండియాకు బిగ్ షాక్

## హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరం

## రాణా స్థానంలో సిరాజ్‌ను ఎంపిక

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరమైనట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు.తన కుడి మోకాలిని పట్టుకుని తీవ్రమైన నొప్పితో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. అయితే హర్షిత్ రాణా కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. వైద్యుల సూచన మేరకు హర్షిత్ రాణా మెటా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్షిత్ రాణా గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.మెగా టోర్నీకి ముందు మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను హర్షిత్ రాణా గాయం గురించి ప్రశ్నించగా.. అవునని బదులిచ్చాడు. 'హర్షిత్ రాణా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజే తెలిసింది. ఒకవేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే.. అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.హర్షిత్ రాణా స్థానంలో మహమ్మద్ సిరాజ్‌ను భారత సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన జట్టులో సభ్యుడైన సిరాజ్, హర్షిత్ స్థానంలో జట్టుతో చేరడానికి ఇప్పటికే ముంబై చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.





## అర్జున్ కూతురు హీరోయిన్‌గా

# సీతాపయనం

### ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



## మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

## 'ఇది భ్రమల ప్యాలెస్'

### క్యూట్ పిక్స్ షేర్ చేసిన రాశీ ఖన్నా



'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయమైన రాశీ ఖన్నా తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో కనిపించింది. ఈ సినిమాలో రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఆమె పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో నటిస్తోంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. మార్చి 26న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో శ్రీలీల కూడా హీరోయిన్ గా నటిస్తోంది. మరోవైపు, రాశీ ఖన్నా తాజాగా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో బ్లాక్ అవుట్ ఫిట్ తో, బ్లాక్ పెండెంట్ ఉన్న చైన్ తో రాశి బోల్డ్ గా కనిపిస్తోంది. ఈ ఫొటోలకు 'ఇది భ్రమల ప్యాలెస్' అంటూ క్యాప్షన్ పెట్టింది.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస







టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్స్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

-----------

## శ్రీవిష్ణు 'మృత్యుంజయ' విడుదల తేదీ ఖరారు




విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త థ్రిల్లర్ మూవీ 'మృత్యుంజయ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీవిష్ణు తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రిలీజ్ డేట్ పోస్టర్‌ను పంచుకున్నారు. "ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' థియేటర్లలో మీ హృదయాలను గెలుచుకోవడానికి వస్తోంది. ఈ థ్రిల్లింగ్ కథతో మిమ్మల్ని కలుస్తాను" అని రాసుకొచ్చారు. హీరోయిన్ రెబా జాన్ కూడా పోస్టర్ షేర్ చేస్తూ, "ప్రతి సమాధానం మరో ప్రాణాంతకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' సినిమా హాళ్లలోకి వస్తోంది" అని పేర్కొన్నారు.

హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలు ఉన్నాయి. గతేడాది విడుదలైన టైటిల్ టీజర్, సినిమా ఒక ఆసక్తికరమైన క్రైమ్ థ్రిల్లర్ అని స్పష్టం చేసింది. ఇందులో రెబా జాన్ ఒక పోలీస్ అధికారి పాత్రలో నటిస్తుండగా, శ్రీవిష్ణు పాత్రపై సస్పెన్స్ కొనసాగుతోంది. టీజర్‌లోని కొన్ని విజువల్స్ ఆధారంగా అతను జైలులో ఖైదీగా కనిపించవచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు.

ఈ సినిమాను సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తుండగా, రమ్య గున్నం సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విద్యాసాగర్ సి ని మా టో గ్రా ఫ ర్ గా

## 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు




ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ప్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గ్టటెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.